తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శనివారం 21 - 03 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 2

# గ్యాస్ కొరత లేదంటూనే..

# ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న నిర్వాహకులు

ప్రజావారధి/మోత్కూరు

వంట గ్యాస్ కొరత లేదని చెబుతున్నప్పటికీ సకాలంలో సిలిండర్లు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుకింగ్ చేసిన వినియోగదారులకు సీరియల్ ప్రకారం సిలిండర్లు పంపిణీ చేయాలన్నారు. మోత్కూరు భారత్ గ్యాస్ కార్యాలయం పరిధిలో ఉన్న వినియోగదారులకు గ్రామాల్లో ఇళ్ల వద్దకు డోర్ డెలివరీ చేయాలని డిమాండ్ చేశారు. బుకింగ్ చేసినా సిలిండర్లు దొరకడం లేదని, రెండు, మూడు వారాలు గ్రామాలకు డోర్ డెలివరీ చేసే వాహనాలు రాకపోవడంతో గ్రామాల నుంచి ప్రజలు మోత్కూరులోని



## గ్రామాల్లోనే వినియోగదారులకు గ్యాస్ డెలివరీ చేయాలి

## సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

కార్యాలయం, గోదాం వద్దకు పరుగులు పెట్టాల్సి వస్తోందన్నారు. ఒంటరిగా ఉంటున్న వృద్ధులు, వికలాంగుల బాధలు చెప్పలేకుండా ఉన్నాయని తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న ధరల పెరుగు దలతో పేదలు సతమతమవుతున్నా రని, కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌పై అదనంగా రూ.60 పెంచి భారం మోపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మహాలక్ష్మి పథకం కింద గ్యాస్‌ను రూ.500లకే అందిస్తామని ప్రకటించడం అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్రామాల్లోనే సిలిండర్లు డోర్ డెలివరీ చేయాలని డిమాండ్ చేశారు.